మహిళ ఆరోగ్యంగా ఉంటే ఇల్లు సుభిక్షంగా ఉంటుంది

● కార్పొరేటర్ సబీహ బేగం

అల్లాపూర్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పర్వత్‌నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన 'మహిళా ఆరోగ్యం-శక్తివంతమైన కుటుంబం' కార్యక్రమంలో మహిళల ఆరోగ్యం, శారీరక, మానసిక ఫిట్‌నెస్ అంశాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అల్లాపూర్ కార్పొరేటర్ సబీహ బేగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళ ఆరోగ్యంగా ఉంటే ఇల్లు సుభిక్షంగా వర్ధిల్లుతుందన్నారు. ప్రతీ మహిళ వైద్య పరీక్షలు చేయించుకుంటూ, ముఖ్యంగా కంటి పరీక్షలు, ఈఎన్‌టీ, రక్త హీనత, దంత, గర్భశయ ముఖద్వార క్యాన్సర్ టెస్టులను చేయించుకోవాలని సూచించారు.

సూపర్ మార్కెట్లలో కాలం చెల్లిన వస్తువులు


సూపర్ మార్కెట్‌లో తనిఖీలు నిర్వహిస్తోన్న ఫుడ్‌సేఫ్టీ అధికారులు

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్‌లోని పలు సూపర్ మార్కెట్లలో జీహెచ్‌ఎంసీ ఫుడ్‌సేఫ్టీ అధికారులు శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. 44 మార్కెట్లలో తనిఖీలు నిర్వహించి.. పరీక్షల నిమిత్తం 58 నమూనాలను నాచారంలోని రాష్ట్ర ఫుడ్ లేబరేటరీకి పంపారు. కొండాపూర్‌లోని విజేత సూపర్ మార్కెట్ ప్రైవేట్ లిమిటెడ్‌లో ఎల్లో రింగ్స్, పాలక్ రైస్ పాపడ్, గోద్రెజ్ జెర్సీ థిక్‌షేక్, కొండాపూర్ రాజరాజేశ్వరనగర్‌లోని కేపీఎన్ ఫ్రెష్ ప్రైవేట్ లిమిటెడ్‌లో అంబికా హోం ఫుడ్స్‌కు చెందిన డ్రైఫ్రూట్ పూత రేకులు, చక్కెర గవ్వలు, బెల్లం సున్నుండలు, ఎనిమిది గ్రీన్ యాపిల్, కొండాపూర్‌లోని రత్నదీప్ సూపర్ మార్కెట్‌లో దీపిక జున్ను, స్వీట్ కార్న్, కలర్ క్యాప్సికప్ మిక్స్ ప్యాకెట్లు గుర్తించారు. ఉల్లంఘనలకు పాల్పడినందుకు ఆయా సంస్థలకు నోటీసులు జారీ చేసినట్టు జీహెచ్‌ఎంసీ ఓ ప్రకటనలో పేర్కొంది.

సిరి మిల్లెట్ ఫుడ్‌కోర్టులో అధికారుల తనిఖీలు..

హైదర్‌నగర్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి వివేకానందనగర్‌లోని ఎకో సిరి మిల్లెట్ ఫుడ్‌కోర్టులో కూకట్‌పల్లి సర్కిల్ ఫుడ్‌సేఫ్టీ అధికారులు శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. ఓ వినియోగదారుడు పాయసం తింటుండగా ఇనుప ముక్కలు రావడంతో ఫుడ్ సేఫ్టీ అధికారులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు అక్కడకు చేరుకున్న సర్కిల్ ఫుడ్‌సేఫ్టీ అధికారి పవన్‌కుమార్ ఆధ్వర్యంలో తనిఖీలు చేసి పలు ఉల్లంఘనలను గుర్తించారు.


మహిళలతో సమావేశమైన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

ప్రశాంత వాతావరణంలో 'బతుకమ్మ'ను జరుపుకోవాలి

హైదర్‌నగర్, సెప్టెంబరు 19(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో బతుకమ్మ ఉత్సవాల నిర్వహణపై శుక్రవారం మహిళా నాయకులతో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ఆల్విన్‌కాలనీలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగ బతుకమ్మ అన్నారు. ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలని ఆయన సూచించారు.

బతుకమ్మ వేడుకలు వైభవంగా నిర్వహిస్తాం

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లిలో బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం కూకట్‌పల్లిలోని హనుమాన్‌దేవాలయం వద్ద బతుకమ్మ ఆడే స్థలాన్ని కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణతో కలిసి ఆయన పరిశీలించారు. అక్కడ జరుగుతున్న ఏర్పాట్లపై అడిగి తెలుసుకున్నారు. విద్యుత్, బందోబస్తు, ఇతర వసతులపై సూచనలు చేశారు. అక్కడి నుంచి నేరుగా రంగధాముని చెరువు కట్టపై జరుగుతున్న బతుకమ్మ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. పూలతో బతుకమ్మను చేసి గౌరమ్మను పూజించే సంప్రదాయం వందల సంవత్సరాల నుంచి వస్తుందన్నారు. బతుకమ్మ ఆడేందుకు మహిళలు పెద్ద ఎత్తున వస్తారని, వారందరికీ ఇబ్బందులు లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో క్రమం తప్పకుండా బతుకమ్మ చీరలు ఇచ్చామని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక చీరలు ఇవ్వడం లేదని ఆయన విమర్శించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, వెంకటేశ్, ప్రభాకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


రంగధాముని చెరువు వద్ద బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నల్లపోచమ్మ ఆలయంలో పూజలు..

బాలానగర్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ డివిజన్ ఇందిరానగర్ నల్లపోచమ్మ ఆలయంలో గురువారం జరిగిన మండల పూజలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యేను, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణను నిర్వాహకులు శాలువాతో సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.


అధికారులతో మాట్లాడుతున్న పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

రోడ్డు పనుల పరిశీలన

హైదర్‌నగర్, సెప్టెంబరు 19(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఉషా ముళ్లపూడి కమాన్ నుంచి గాజులరామారం వరకు చేపడుతున్న ఎల్లమ్మ బండ ప్రధాన రహదారి విస్తరణ పనులను డీసీ గంగాధర్‌రెడ్డి, కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. ఈ రహదారిలో నిత్యం ట్రాఫిక్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. త్వరగా పనులు పూర్తిచేయాలన్నారు. రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభాలను మార్చాలని, డివైడర్ మధ్యలో సుందరీకరణ పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు.

రోడ్లపై వరద నీరు నిలవకుండా చర్యలు

క్షేత్రస్థాయిలో సమస్యను పరిశీలించిన ట్రాఫిక్ జాయింట్ సీపీ

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): రోడ్లపై వరదనీరు నిలిచిపోయే ప్రాంతాలపై సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులకు కేంద్రంగా మారిన ప్రాంతాల్లో మరమ్మతు పనులను చేపట్టారు. శుక్రవారం సైబరాబాద్ జాయింట్ సీపీ ట్రాఫిక్ డా.గజరావు భూపాల్ ట్రాఫిక్ డీసీపీలు, ఏసీపీలతో కలిసి పలు ప్రాంతాలను పరిశీలించారు. వర్షం కురిసినప్పుడల్లా రోడ్లపై నీరు నిలుస్తున్న 20కి పైగా ప్రాంతాలను గుర్తించారు. మొదటి విడతలో భాగంగా 6 ప్రాంతాల్లో చేపట్టిన పనులను ట్రాఫిక్ పోలీసులు ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. శామీర్‌పేట ఓఆర్ఆర్ ఎగ్జిట్-7 ప్రాంతం, పల్లవి ప్రొగ్రెసివ్ స్కూల్, దేవరయాంజాల్ ప్రాంతాల్లో జాయింట్ సీపీ గజరావు భూపాల్‌తో పాటు మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీ, ఏసీపీలు పర్యటించారు. ఈ ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచిపోకుండా సంబంధిత అధికారులతో చర్చించి వెంటనే చర్యలు చేపట్టాలని జాయింట్ ట్రాఫిక్ సీపీ సూచించారు. అదేవిధంగా ఆర్‌సీ పురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గంగారం ప్రాంతంలో వరదనీరు నిలిచిపోతున్న ప్రాంతాన్ని మేడ్చల్ ట్రాఫిక్ జోన్ ఏడీసీపీ, కూకట్‌పల్లి ట్రాఫిక్ ఏసీపీలు పరిశీలించారు. వరదనీటి నాలాను దీప్తిశ్రీనగర్ మళ్లిస్తే సమస్య పునరావృతం కాదని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ, అదనపు డీసీపీ, ట్రాఫిక్ ఏసీపీలు కొండాపూర్, బొటానికల్ గార్డెన్ ప్రాంతాల్లో వరదనీరు నిలిచిపోతున్న ప్రాంతాలను పరిశీలించారు. హైడ్రా బృందాలతో కలిసి వరదనీరు వెళ్లేందుకు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.


వర్షం నీరు రోడ్లపై నిలస్తున్న ప్రాంతాలను పరిశీలిస్తున్న సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ భూపాల్, ట్రాఫిక్ పోలీసులు

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ఓల్డుబోయినపల్లి, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ వైద్యశాలలో పేద ప్రజల కోసం ఏర్పాటు చేసే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ డివిజన్ ప్రజలకు సూచించారు. గురువారం డివిజన్ పరిధిలోని హస్మత్‌పేట అర్బన్ హెల్త్‌సెంటర్‌లో ఏర్పాటు చేసిన స్వస్త్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొని హెల్త్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో హెల్త్‌సెంటర్ మెడికల్ ఆఫీసర్ చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.


కార్పొరేటర్‌ను సత్కరిస్తున్న మెడికల్ ఆఫీసర్ చక్రధర్‌తో వైద్య సిబ్బంది

22 కేజీల గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్ట్

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): 22 కేజీల డ్రై గంజాయి పొడి ప్యాకెట్లను తరలిస్తున్న వ్యక్తిని బాలానగర్ ఎస్ఓటీ పోలీసులు కూకట్‌పల్లి వై జంక్షన్‌లో పట్టుకున్నారు. వరంగల్ శివానగర్‌కు చెందిన తోకల కుమారస్వామి శుక్రవారం రాత్రి జూబ్లీ బస్ స్టేషన్ నుంచి మహారాష్ట్రకు ఆ రాష్ట్రానికి చెందిన బస్సులో సుమారు రూ.8 లక్షల విలువైన 22.725 కిలోల గంజాయిని తరలిస్తున్నట్లు సమాచారం అందింది. దీంతో ఎస్ఓటీ పోలీసులు బస్సులో తనిఖీ చేసి సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకొని గంజాయితో పాటు రూ.5,640 నగదు, రూ.10 వేల విలువైన ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. పాత్రధారుని మాత్రమే పోలీసులు పట్టుకోగా అసలు సూత్రధారులు ఎవరు? ఎక్కడి నుంచి ఎక్కడికి వెళ్తుంది. దీని వెనక ఇంకా ఎవరెవరు ఉన్నారు అన్నది తెలియాల్సి ఉంది. తదుపరి కేసు విచారణ నిమిత్తం కూకట్‌పల్లి పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు డీఐ కొండలరావు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.


కోర్టు ప్రవేశద్వారం వద్ద నిరసన తెలియజేస్తున్న పెద్ద గోవర్ధన్‌రెడ్డి, న్యాయవాదులు

అడ్వకేట్‌పై దాడిని ఖండిస్తూ న్యాయవాదుల నిరసన

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): రంగారెడ్డి జిల్లా మంచ్యాలలో అడ్వకేట్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని కూకట్‌పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పెద్ద గోవర్ధన్‌రెడ్డి అన్నారు. తెలంగాణ అడ్వకేట్ ఫెడరేషన్ ఇచ్చిన పిలుపుమేరకు శుక్రవారం కూకట్‌పల్లి కోర్టులో న్యాయవాదులు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. అడ్వకేట్స్‌కే రక్షణ లేకపోతే సామాన్యుల పరిస్థితి ఏంటని వారు ప్రశ్నించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలుకు చర్యలు తీసుకోవాలన్నారు.



ఉపాధ్యాయులతో కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్

సమాజ సేవలో ఉపాధ్యాయులది కీలకపాత్ర

గచ్చిబౌలి, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో నూ రాణించాలని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం గురుపూజోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ ముఖ్య అతిథిగా హాజరై మండల పరిధిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజ సేవలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని గ్రామాలకు తీసుకువెళ్లింది ఉపాధ్యాయులేనని కొనియాడారు.

'క్లీన్ ఇండియా' సంకల్పంతోనే స్వచ్ఛభారత్



చెత్తను తొలగిస్తున్న కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి, బీజేపీ నాయకులు

రాయదుర్గం, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): ప్రధాని మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా గచ్చిబౌలి డివిజన్ బీజేపీ అధ్యక్షుడు శివసింగ్ రాందీస్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులతో కలిసి గోపన్‌పల్లి తండాలో రోడ్లను శుభ్రం చేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. క్లీన్ ఇండియాను సాధించాలన్న సంకల్పంతో ప్రధాని నరేంద్రమోదీ స్వచ్ఛభారత్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఇప్పటికే ఆరు లక్షలకు పైగా గ్రామాలు బహిరంగ మలవిసర్జన రహితంగా మారాయని, ప్రజలు రోడ్లపక్కన, ఖాళీ ప్రదేశాలు, చెరువులు, కుంటల్లో చెత్త వేయకుండా జీహెచ్‌ఎంసీ కార్మికులకు ఇవ్వాలని ఆయన సూచించారు.



కార్యక్రమంలో పాల్గొన్న వయోవృద్ధులు

90 ఏళ్లు పైబడిన ఆశ్రమ వాసులకు సత్కారం

మియాపూర్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): 22 ఏళ్లుగా ప్రశాంత వాతావరణంలో ఉండే సీఆర్ ఫౌండేషన్ వృద్ధాశ్రమంలో ఉంటూ సతీమణి రంగనాయకితో కలిసి పలు పుస్తకాలు రచించే వీలు కలిగిందని విశ్రాంత ప్రొఫెసర్ బి.వేణుగోపాల్ అన్నారు. చంద్ర రాజేశ్వరరావు ఫౌండేషన్ ఫర్ సోషల్ ప్రోగ్రెస్ (సీఆర్) ఫౌండేషన్ వృద్ధాశ్రమ నిర్వాహకులు శుక్రవారం 90 ఏళ్లు పైబడిన ఆశ్రమ వాసులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముందుగా 101 ఏళ్లు దాటినా ఆరోగ్యంగా చురుకుగా తిరుగుతున్న స్వాతంత్ర్య సమరయోధుడు ఎడమ రామిరెడ్డిని ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి, మాజీ శాసన సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి శాలువా కప్పి సన్మానించారు. ఆశ్రమంలో 23 సంవత్సరాలుగా నివసిస్తూ ఇటీవలే 90 జన్మదినం జరుపుకున్న సీనియర్ పాత్రికేయులు ఏటీకే ప్రసాద్, బి.వేణుగోపాల్, పాలడుగు సీతాదేవి, బాలమ్మ, ఏలినేని సత్యనారాయణ, కె.సుమిత్ర చౌదరి తదితరులను కార్యక్రమానికి హాజరైన అతిథులు సన్మానించారు.

రోడ్లపై వరద నీరు నిలవకుండా చర్యలు

- క్షేత్రస్థాయిలో సమస్యను పరిశీలించిన ట్రాఫిక్ జాయింట్ సీపీ



వర్షం నీరు రోడ్లపై నిలుస్తున్న ప్రాంతాలను పరిశీలిస్తున్న సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ డా.గజరావు భూపాల్, ట్రాఫిక్ పోలీసులు

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): రోడ్లపై వరదనీరు నిలిచిపోయే ప్రాంతాలపై సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులకు కేంద్రంగా మారిన ప్రాంతాల్లో మరమ్మతు పనులను చేపట్టారు. శుక్రవారం సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ డా.గజరావు భూపాల్ ట్రాఫిక్ డీసీపీలు, ఏసీపీలతో కలిసి పలు ప్రాంతాలను పరిశీలించారు. వర్షం కురిసినప్పుడల్లా రోడ్లపై నీరు నిలుస్తున్న 20కి పైగా ప్రాంతాలను గుర్తించారు. మొదటి విడతలో భాగంగా 6 ప్రాంతాల్లో చేపట్టిన పనులను ట్రాఫిక్ పోలీసులు ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. శామీర్‌పేట ఓఆర్ఆర్ ఎగ్జిట్-7 ప్రాంతం, పల్లవి ప్రోగ్రెసివ్ స్కూల్, దేవరయాంజాల్ ప్రాంతాల్లో జాయింట్ సీపీ గజరావు భూపాల్‌తో పాటు మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీ, ఏసీపీలు పర్యటించారు. ఈ ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచిపోకుండా సంబంధిత అధికారులతో చర్చించి వెంటనే చర్యలు చేపట్టాలని ట్రాఫిక్ జాయింట్ సీపీ సూచించారు. అదేవిధంగా ఆర్‌సీ పురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గంగారం ప్రాంతంలో వరదనీరు నిలిచిపోతున్న ప్రాంతాన్ని మేడ్చల్ ట్రాఫిక్ జోన్ ఏడీసీపీ, కూకట్‌పల్లి ట్రాఫిక్ ఏసీపీలు పరిశీలించారు. వరదనీటి నాలాను దీప్తిశ్రీనగర్ మళ్లిస్తే సమస్య పునరావృతం కాదని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ, అదనపు డీసీపీ, ట్రాఫిక్ ఏసీపీలు కొండాపూర్, బొటానికల్ గార్డెన్ ప్రాంతాల్లో వరదనీరు నిలిచిపోతున్న ప్రాంతాలను పరిశీలించారు. హైడ్రా బృందాలతో కలిసి వరద నీరు వెళ్లేందుకు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



సూపర్ మార్కెట్‌లో తనిఖీలు నిర్వహిస్తోన్న ఫుడ్‌సేఫ్టీ అధికారులు

సూపర్ మార్కెట్లలో కాలం చెల్లిన వస్తువులు

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్‌లోని పలు సూపర్ మార్కెట్లలో జీహెచ్‌ఎంసీ ఫుడ్‌సేఫ్టీ అధికారులు శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. 44 మార్కెట్లలో తనిఖీలు నిర్వహించి.. పరీక్షల నిమిత్తం 58 నమూనాలను నాచారంలోని రాష్ట్ర ఫుడ్ లేబరేటరీకి పంపారు. కొండాపూర్‌లోని విజేత సూపర్ మార్కెట్ ప్రైవేట్ లిమిటెడ్‌లో ఎల్లో రింగ్స్, పాలక్ రైస్ పాపడ్, గోద్రెజ్ జెర్సీ థిక్‌షేక్, కొండాపూర్ రాజరాజేశ్వరనగర్‌లోని కేపీఎన్ ఫ్రెష్ ప్రైవేట్ లిమిటెడ్‌లో అంబికా హోం ఫుడ్స్‌కు చెందిన డ్రైఫ్రూట్ పూత రేకులు, చక్కెర గవ్వలు, బెల్లం సున్నుండలు, ఎనిమిది గ్రీన్ యాపిల్, కొండాపూర్‌లోని రత్నదీప్ సూపర్ మార్కెట్‌లో దీపిక జున్ను, స్వీట్ కార్న్, కలర్ క్యాప్సికప్ మిక్స్ ప్యాకెట్లు గుర్తించారు. ఉల్లంఘనలకు పాల్పడినందుకు ఆయా సంస్థలకు నోటీసులు జారీ చేసినట్టు జీహెచ్‌ఎంసీ ఓ ప్రకటనలో పేర్కొంది.

సిరి మిల్లెట్ ఫుడ్‌కోర్టులో అధికారుల తనిఖీలు..

హైదర్‌నగర్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి వివేకానందనగర్‌లోని ఎకో సిరి మిల్లెట్ ఫుడ్‌కోర్టులో కూకట్‌పల్లి సర్కిల్ ఫుడ్‌సేఫ్టీ అధికారులు శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. ఓ వినియోగదారుడు పాయసం తింటుండగా ఇనుప ముక్కలు రావడంతో ఫుడ్ సేఫ్టీ అధికారులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు అక్కడకు చేరుకున్న సర్కిల్ ఫుడ్‌సేఫ్టీ అధికారి పవన్‌కుమార్ ఆధ్వర్యంలో తనిఖీలు చేసి పలు ఉల్లంఘనలను గుర్తించారు.



సుబ్బరాజుకు జన్మదిన శుభాకాంక్షలు చెబుతున్న ఎమ్మెల్యే మాధవరం

ఘనంగా సుబ్బరాజు జన్మదిన వేడుకలు

హైదర్‌నగర్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ హెచ్‌ఎంటీహిల్స్‌లో బీఆర్‌ఎస్ నాయకుడు వెంకటసుబ్బరాజు జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరై సుబ్బరాజును సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పార్టీ కార్యకలాపాలలో చురుగ్గా పాల్గొనే నాయకుడు సుబ్బరాజు అన్నారు. బీఆర్‌ఎస్ కార్యకర్తలకు సమస్యలు ఉంటే సుబ్బరాజును కలవాలని సూచించారు. కార్యక్రమంలో ఎర్రబెల్లి సతీష్‌రావు, శ్యామలరాజు, సంజీవరెడ్డి, శ్రీనివాసరావు, శ్రీకాంత్, పెద్ద భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో 'బతుకమ్మ'ను జరుపుకోవాలి

హైదర్‌నగర్, సెప్టెంబరు 19(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో బతుకమ్మ ఉత్సవాల నిర్వహణపై శుక్రవారం మహిళా నాయకులతో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ఆల్విన్‌కాలనీలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగ బతుకమ్మ అన్నారు. ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలని ఆయన సూచించారు.



శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి సీతక్క, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట

హైదర్‌నగర్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి):ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని దుర్గాబాయ్ మహిళా శిశువికాస కేంద్రం మహిళా ప్రాంగణంలో ట్రైనింగ్ సెంటర్‌ను ఎమ్మెల్యే గాంధీతో కలిసి మంత్రి సీతక్కతో ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మహిళా సాధికారతకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, నియోజకవర్గంలో ఉన్న ఐటీ కంపెనీలు సీఎస్‌ఆర్ నిధులను మహిళల శిక్షణ కార్యక్రమాలకు వినియోగించేలా చర్యలు తీసుకుంటామన్నారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, మహిళా శక్తి క్యాంటీన్లు, ఆర్టీసీ సేవల నిర్వహణ వంటి అవకాశాలను కల్పిస్తున్నామని, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే సీఎం రేవంత్‌రెడ్డి లక్ష్యమన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ ఛైర్‌పర్సన్ శోభారాణి, మహిళా సంక్షేమ శాఖ సెక్రటరీ సీతారామచంద్రన్, ఉమెన్ కార్పొరేషన్ ఎండీ చంద్రకాంత్‌రెడ్డి, కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనుల పరిశీలన

హైదర్‌నగర్, సెప్టెంబరు 19(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఉషా ముళ్లపూడి కమాన్ నుంచి గాజులరామారం వరకు చేపడుతున్న ఎల్లమ్మబండ ప్రధాన రహదారి విస్తరణ పనులను డీసీ గంగాధర్‌రెడ్డి, కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. ఈ రహదారిలో నిత్యం ట్రాఫిక్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. త్వరగా పనులు పూర్తిచేయాలన్నారు. రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభాలను మార్చాలని, డివైడర్ మధ్యలో సుందరీకరణ పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు.

'సాంకేతికతతో ప్రపంచవ్యాప్తమవుతున్న తెలుగు సాహిత్యం'

రాయదుర్గం, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): తెలుగు భాషలో సాంకేతిక వినియోగంతో ప్రపంచ వ్యాప్తంగా సాహిత్యాన్ని అందుబాటులోకి తీసుకురావచ్చని, దీనికోసం ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు కృషిచేస్తున్నాయని హెచ్‌సీయూ తెలుగు శాఖ పూర్వ అధ్యక్షుడు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం సీఎస్‌టీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జంగారెడ్డిగూడెం వారు నిర్వహించిన 'తెలుగు సాహిత్యం-సాంకేతికత' అనే అంశంపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఆన్‌లైన్ ద్వారా హాజరైన ఆయన మాట్లాడుతూ.. రెండు దశాబ్దాల క్రితం కంప్యూటర్, ఇంటర్నెట్‌లో తెలుగు భాష వినియోగం ఎంతో కష్టంగా ఉండేదని, ప్రస్తుతం కంప్యూటర్ తెరపై తెలుగు కనిపించేలా నిపుణులు కృషి చేశారన్నారు.

వర్షం వస్తే నానా యాతన

- పై కాలనీల్లోని వాన నీరు వెంకన్న హిల్స్‌లోకి ..
- ఇళ్లలోకి వరద చేరడంతో అవస్థలు
- రోడ్లను ముంచెత్తుతున్న నీరు
- సమస్య పరిష్కారంపై దృష్టి పెట్టని అధికారులు


వాన నీటితో మడుగును తలపిస్తున్న జీడిమెట్ల గ్రామ నుంచి వెళ్లే పైప్‌లైన్ రోడ్డు

పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): వర్షం పడిందంటే చాలు జీడిమెట్ల డివిజన్‌లోని వెంకన్న హిల్స్ వాసులకు కంటి మీద కునుకు కరువవుతోంది. వరద నీరు ఇళ్లలోకి చేరి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. డివిజన్‌లోని ఎంఎన్‌రెడ్డి నగర్, బ్యాంక్ కాలనీ, ఆర్మీ కాంపౌండ్, ఖాళీ స్థలం, దత్తాత్రేయ నగర్, పద్మానగర్ తదితర కాలనీల్లో కురిసిన వాన నీరు వచ్చి వెంకన్న హిల్స్‌కు చేరుతోంది. కాలనీలోని అంతర్గత రోడ్ల ఎత్తు తక్కువగా ఉండటంతో వర్షం నీరు ఎటూ వెళ్లే పరిస్థితి లేక రోడ్లపైనే నిలిచిపోతోంది. దీనికి తోడు దాదాపు రూ. 2.5 లక్షలతో నాలాపై నిర్మించిన బ్రిడ్జి వద్ద వర్షపు నీరు పోయేందుకు ఏర్పాటు చేసిన క్యాచ్‌మెంట్ చిన్నదిగా ఉంది. దీంతో వర్షం నీరు సాఫీగా వరద కాలువల్లోకి వెళ్లకపోవడంతో వర్షం వచ్చిన ప్రతిసారీ కొన్ని ఇళ్లలోకి నీరు చేరుతోందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షానికి వెంకన్న హిల్స్‌లోని ఓ ఇంట్లో వర్షపు నీరు చేరి సామగ్రి మొత్తం తడిచిపోయింది. జీడిమెట్ల గ్రామంలో హరిజన బస్తీలో వరద నీటి నాలా కుంచించుకుపోవడంతో వర్షపు నీరు రోడ్లపైకి చేరి మడుగును తలపిస్తోంది. ఈ రహదారి మీదుగా పైప్ లైన్ రోడ్డుకు వెళ్లే ప్రయాణికులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులకు ముందు చూపు లేకపోవడంతోనే వర్షాలు పడినప్పుడల్లా తాము తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని వెంకన్న హిల్స్ వాసులు వేడుకుంటున్నారు.


చీరలు పంపిణీ చేస్తున్న మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తదితరులు

'నల్లమల్లీస్' ట్రస్ట్ బతుకమ్మ చీరల పంపిణీ

నిజాంపేట, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): బతుకమ్మ పండుగ సందర్భంగా నల్లమల్లీస్ ఆదర్శ మహిళా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మహిళలకు ఉచితంగా చీరలు పంపిణీ చేయడంతో హర్షనీయమని కార్మిక. గనుల శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్ గృహకల్పలో శుక్రవారం ట్రస్ట్ ఫౌండర్ నల్లమల్లి సామ్రాజ్య లక్ష్మి ఆధ్వర్యంలో వెయ్యి మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నల్లమల్లీస్ ఆదర్శ మహిళా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇంత మందికి చీరులు పంపిణీ చేయడం సామాన్యమైన విషయం కాదన్నారు. కార్య క్రమంలో రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కొలన్ హన్మంత్‌రెడ్డి, విశిష్ట గోల్డ్ అండ్ డైమండ్ అధినేత ఆనంద్, కొలన్ రాజశేఖర్‌రెడ్డి, ట్రస్ట్ సభ్యులు సరిత, శ్రీదేవి, అరుణ, రాధిక, అనంతలక్ష్మి, స్రవంతి, విజయశ్రీ, అనిత, ఉమ, సరిత, వీణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

- మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధికా గుప్తా


కళాశాల సిబ్బందితో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ రాధికాగుప్తా

దుండిగల్, సెప్టెంబరు 19 (ఆంధ్ర జ్యోతి) : దుండిగల్ మున్సిపాలిటీ బహదూర్‌పల్లిలోని కేఎం పాండు మెమోరియల్ ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలను మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధికాగుప్తా శుక్రవారం సందర్శించారు. విద్యార్థులకు అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినీ విద్యార్థులు కలిపి మొత్తం 930 మంది చదువుకుంటున్నారని, అయితే, వారికి సరైన బాత్‌రూమ్‌లు, తాగునీటి సరఫరా లేక ఇబ్బందులు పడుతున్నారని అడిషనల్ కలెక్టర్‌కు సిబ్బంది తెలిపారు. బాలికల కోసం 9 బాత్‌రూమ్స్, తాగునీటి సరఫరా, వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయిస్తానని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా డీఐ ఈఓ కిషన్, కాలేజీ ప్రిన్సిపాల్ షేక్‌మైమూన్, అధ్యాపకులు ఉన్నారు.


ఏఎస్ఓకు వినతిపత్రం అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

పేదలందరికీ రేషన్ కార్డులివ్వాలి: కాంగ్రెస్

జీడిమెట్ల,సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): ఎలాంటి షరతులు విధించకుండా పేదలందరికీ రేషన్ కార్డులు అందించాలని కుత్బుల్లాపూర్ సర్కిల్ సుభాష్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకుడు బాలానగర్ ఏఎస్ఓ కల్యాణ్‌కు వినతి పత్రం అందించారు. సుభాష్‌నగర్ డివిజన్‌లో కొత్త రేషన్‌కార్డులు, పెండింగ్ రేషన్ కార్డులను అందించాలని కోరారు. సుభాష్‌నగర్ డివిజన్‌లో ఎంతోమంది పేదలు నివసిస్తున్నారని, వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు. తప్పకుండా పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో భాస్కర్‌రెడ్డి, గురువారెడ్డి, గోపాల్‌ముదిరాజ్, రాజు చారి, సత్తిరెడ్డి, కుమార్, రమేష్ ఉన్నారు.


మాజీ ఎమ్మెల్యేకు ఆహ్వానపత్రిక అందజేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

దేవీశరన్నవరాత్రి ఉత్సవాలకు ఆహ్వానం

జీడిమెట్ల,సెప్టెంబరు 19(ఆంధ్రజ్యోతి): సూరారం కట్టమైసమ్మ శ్రీరేణుక ఎల్లమ్మ దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించనున్న శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు హాజరు కావాలని కమిటీ సభ్యులు శుక్రవారం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్‌ను ఆయన నివాసంలో కలిసి ఆహ్వానపత్రిక అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శశాంక్, ఈవో కృష్ణమాచార్యులు, మాజీ కౌన్సిలర్ జయరాం, ఆరిఫ్, కె.శంకర్, గంగారం, శ్రీనివాస్, జహంగీర్ పాల్గొన్నారు.

కోమటికుంట బఫర్‌జోన్‌లో నిర్మాణాలపై చర్యలు తీసుకోండి

- హైడ్రా కమిషనర్‌కు ఆకుల సతీష్ బృందం ఫిర్యాదు

నిజాంపేట, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): బాచుపల్లిలోని కోమటికుంట ఎఫ్‌టీఎల్ బఫర్ జోన్‌ను ఆక్రమించి 8,9 బ్లాక్‌ల్లో నిర్మించిన వాసవి నిర్మాణ సంస్థపై చర్యలు తీసుకోవాలని నిజాంపేట బీజేపీ మాజీ అధ్యక్షుడు ఆకుల సతీశ్ హైడ్రా కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. చెరువు ఆక్రమణలపై హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం రికార్డులను పరిశీలించి, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో కలిసి హైడ్రా ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవాలని కోరారు. కోమటికుంట చెరువు ఎఫ్‌టీఎల్ బఫర్ జోన్‌లో అక్రమ నిర్మాణాలు చేపట్టడంపై చర్యలు తీసుకోవాలని గతంలోనే హై కోర్టు ఆదేశించినా అధికారులు చర్యలు తీసుకోలేదని అన్నారు. తాము హైకోర్టులో దాఖలు చేసిన పిల్‌పై హై కోర్టు ఇచ్చిన తీర్పును కూడా కాదని హెచ్ఎండీఏ అధికారులు వాసవి కన్‌స్ట్రక్షన్‌కు అనుకూలంగా రిపోర్టు ఇవ్వడంపై పూర్తి స్థాయి విచారణ జరించాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో శ్రీనివాస్‌గౌడ్, చంద్రశేఖర్, అరుణ్‌రావు ఉన్నారు.


ఫాక్స్‌సాగర్ బఫర్ జోన్‌లో నిర్మించిన షెడ్లు

ఫాక్స్‌సాగర్‌ను ఆక్రమించి షెడ్ల నిర్మాణం

జీడిమెట్ల,సెప్టెంబరు 19(ఆంధ్రజ్యోతి): జీడిమెట్లలోని ఫాక్స్ సాగర్ కబ్జాకు గురవుతోంది. ఎఫ్‌టీఎల్ బఫర్ జోన్‌లో కొందరు షెడ్లు నిర్మించి స్క్రాప్ దుకాణాలు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా మరి కొందరు ఫాక్స్ సాగర్ సమీపంలో ఐరన్ వెల్డింగ్ కంపెనీలను నిర్వహిస్తున్నారు. వెల్డింగ్‌కు వినియోగించే రసాయన వ్యర్థాలను ఫాక్స్ సాగర్ నీటిలో వేయడం వల్ల చేపలు చనిపోతున్నాయని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫాక్స్‌సాగర్‌ను కబ్జా చేసి షెడ్లు నిర్మించడమే కాకుండా రసాయన వ్యర్థాలతో చెరువు నీటిని కలుషితం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను స్థానికులు కోరుతున్నారు.

22 నుంచి దుర్గా ఎస్టేట్స్‌లో దేవీశరన్నవరాత్రులు

పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి) : జీడిమెట్ల డివిజన్‌లోని శ్రీదుర్గా ఎస్టేట్స్‌లోని దుర్గా వినాయక వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 22 నుంచి దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యు లు, వేదపండితులు ఒక ప్రక టనలో తెలిపారు. సోమవారం నుంచి 9 రోజుల పాటు అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనం ఇస్తారని, ఆలయంలో కలశ స్థాపన , అఖండ దీపారాధన, మండపారాధన, అగ్నిప్రతిష్ఠ, చండీహోమం తదితర పూజలు జరుగుతాయని, భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు.

పారిశ్రామికవాడలో నిర్మాణాన్ని అడ్డుకున్న స్థానికులు

జీడిమెట్ల,సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల పారిశ్రామికవాడలో చేపట్టిన ఓ నిర్మాణం వివాదాస్పదంగా మారింది. నాలాను ఆక్రమించి నిర్మిస్తున్నారని, ఇక్కడ నిర్మాణానికి అనుమతి లేదని సాయిబాబానగర్ వాసులు అడ్డుకున్నారు. మాజీ కార్పొరేటర్ జి. సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్మాణాన్ని అడ్డుకున్నారు. దీనిపై ఐలా మేనేజర్ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ, ఈ స్థలానికి రిజిస్ట్రేషన్ ఉందా లేదా అని పరిశీలిస్తున్నామన్నారు. రికార్డులు చూసిన తర్వాతే నిర్మాణం చేపట్టాలని పనులు నిలిపివేసినట్లు తెలిపారు.


వర్షం నీరు రోడ్లపై నిలుస్తున్న ప్రాంతాలను పరిశీలిస్తున్న సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ డా.గజరావు భూపాల్, ట్రాఫిక్ పోలీసులు

రోడ్లపై వరద నీరు నిలవకుండా చర్యలు

- క్షేత్రస్థాయిలో సమస్యను పరిశీలించిన ట్రాఫిక్ జాయింట్ సీపీ

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): రోడ్లపై వరదనీరు నిలిచిపోయే ప్రాంతాలపై సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులకు కేంద్రంగా మారిన ప్రాంతాల్లో మరమ్మతు పనులను చేపట్టారు. శుక్రవారం సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ డాక్టర్ గజరావు భూపాల్ ట్రాఫిక్ డీసీపీలు, ఏసీపీలతో కలిసి పలు ప్రాంతాలను పరిశీలించారు. వర్షం కురిసినప్పుడల్లా రోడ్లపై నీరు నిలుస్తున్న 20కి పైగా ప్రాంతాలను గుర్తించారు. మొదటి విడతలో భాగంగా 6 ప్రాంతాల్లో చేపట్టిన పనులను ట్రాఫిక్ పోలీసులు ప్రత్యక్షంగా పరిశీలించారు. శామీర్‌పేట ఓఆర్ఆర్ ఎగ్జిట్-7 ప్రాంతం, పల్లవి ప్రోగ్రెసివ్ స్కూల్, దేవరయాంజాల్ ప్రాంతాల్లో జాయింట్ సీపీ గజరావు భూపాల్‌తో పాటు మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీ, ఏసీపీలు పర్యటించారు. ఈ ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచిపోకుండా సంబంధిత అధికారులతో చర్చించి వెంటనే చర్యలు చేపట్టాలని జాయింట్ ట్రాఫిక్ సీపీ సూచించారు. అదేవిధంగా ఆర్‌సీ పురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గంగారం ప్రాంతంలో వరదనీరు నిలిచిపోతున్న ప్రాంతాన్ని మేడ్చల్ ట్రాఫిక్ జోన్ ఏడీసీపీ, కూకట్‌పల్లి ట్రాఫిక్ ఏసీపీలు పరిశీలించారు. వరదనీటి నాలాను దీప్తిశ్రీనగర్ మళ్లిస్తే సమస్య పునరావృతం కాదని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

'నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం ముఖ్యం'


డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు

పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి) : పోటీ ప్రపంచం లో విజయం సాధించాలంటే క్రమశిక్షణ, సమయపాలన, నిబద్ధత వంటి గుణాలను అలవర్చుకోవాలని శివ శివానీ డిగ్రీ కళాశాలల వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శైలజా సంపతి అన్నారు. కొంపల్లిలోని ఏఎంఆర్ గార్డెన్‌లో శివ శివానీ డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి శైలజా సంపతితో పాటు అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ దీపికా సంపతి, కళాశాల ప్రిన్సిపల్.మమత, వైస్ ప్రిన్సిపల్ ఆనంద్‌రెడ్డి విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మ విశ్వాసం ఉంటే ఉన్నత శిఖరాలకు చేరుకోగలరని అన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. రమాదేవి, జయశ్రీ పాల్గొన్నారు.


ట్రాన్స్‌జెండర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న సీఐ మల్లేశ్

బలవంతంగా డబ్బులు వసూలు చేస్తే కేసు: సీఐ

జీడిమెట్ల, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి) : పండుగలు, గృహ ప్రవేశాలు వంటి శుభాకార్యాలు జరిగినప్పుడు బలవంతంగా డబ్బులు వసూలు చేస్తే కేసులు నమోదు చేస్తామని సీఐ గడ్డం మల్లేశ్ ట్రాన్స్‌జెండర్లను హెచ్చరించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ట్రాన్స్‌జెండర్లను జీడిమెట్ల పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు.